www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 18 | ఫిబ్రవరి | 2025 పేజీలు 8

## నేడు మిర్చి మార్కెట్ ముట్టడిని జయప్రదం చేయండి




రైతు సంఘం పిలుపు

2లో

# రైతులను దెబ్బతీస్తున్న సిండికేట్

-భారీగా తగ్గిన సుబాబుల్, జామాయిల్ ధరలు
-సిండికేట్‌గా మారిన మూడు సంస్థలు
-ఆందోళన దిశగా రైతులు





దోచుకోవడానికి, దోపిడీ చేయడానికి, ఆర్థికంగా దెబ్బతీయడానికి రైతులే తేలికగా దొరుకుతారన్న ఓ చులకన భావం వ్యాపార వర్గాల్లో ఉంది. పేరు మోసిన కంపెనీలైనా మరెవరైనా రైతును నష్టపరిచేందుకు వెనకాడడం లేదు. తెలంగాణ, ఆంధ్రాలో ఉన్న మూడు పేపర్ మిల్లులు సిండికేట్‌గా మారి జామాయిల్, సుబాబుల్ ధరలను తగ్గించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. 40 రోజుల్లో టన్నుకు వెయ్యి నుంచి రూ.1300ల వరకు తగ్గించారు. వాణిజ్య పంటలు నష్టాలను మిగులుస్తున్నాయని సుబాబుల్, జామాయిల్ సాగు చేస్తే ఇప్పుడు వీటిని సాగు చేసిన రైతుల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. అంతే కాదు దిగుమతి చేసుకుంటే రూ. 18వేలు చెల్లిస్తారు. అటవీ శాఖ నుంచి కొనుగోలు చేస్తే ఎక్కువగానే ఇస్తారు. కానీ రైతుల వద్ద మాత్రం తగ్గించి కొనుగోలు చేస్తారు. దీనిపై పాలకులు నోరు మెదపకపోవడం శోచనీయం.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో

## మహిళా మార్ట్ ప్రత్యేకత చాటాలి

-మహిళా మార్ట్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్




2లో

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



సెంటర్ స్ప్రెడ్

# సొమ్ము ఆంధ్రాకు.. కాలుష్యం తెలంగాణకు...



-రైతు గోస పట్టించుకోని పాలకులు
-అనారోగ్యం బారినపడుతున్న స్పందన కరువు

ప్రజాపక్షం/ఖమ్మం : కర్మాగార స్థాపన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తులతో జరిగింది. ముడి సరుకు దిగుమతి ఇతర ప్రాంతాల నుంచి జరుగుతుంది. లాభాలు ఆంధ్రా వ్యక్తులకే చెందుతున్నాయి. కానీ కాలుష్యం బారీన తెలంగాణ ప్రజలు పడుతున్నారు. కాలుష్యం బాధ భరించలేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా స్పందించే నాధుడు కనిపించడం లేదు. వినతి పత్రాలు తీసుకోవడం, ఇది అన్యాయమంటూ చెప్పడం తప్ప ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న సందర్భం లేదు. గ్రామ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న భద్రాద్రి స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ నుంచి

మిగతా 2లో..

# రైతులను దెబ్బతీస్తున్న సిండికేట్

**ప్రజాపక్షం/ఖమ్మం :** ప్రధాన వాణిజ్య పంటలైనా పత్తి, మిర్చి ధరలు హెచ్చుతగ్గులు, దిగుబడుల్లో వస్తున్న ఇబ్బందుల దృష్ట్యా మెట్ట రైతులు సుబాబుల్, జామాయిల్ సాగుకు మళ్లారు. తొలుత ఫర్వాలేదనుకున్న రాను రాను కాగిత పరిశ్రమలు రైతులను నిస్సాయులను చేసి ఇష్టాను సారంగా కొనుగోలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని జెకె పేపర్ మిల్లు, భద్రాచలం సమీపంలోని బిపిఎల్ (ఐటిసి), రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లులు సిండికేట్‌గా మారి 40 రోజుల్లో టన్నుకు రూ.1300ల వరకు వివిధ దశల్లో ధరను తగ్గించారు. పెరిగిన కౌలు, పెట్టుబడులను పరిగణలోకి తీసుకుని ధరను పెంపుదల చేయాల్సిన కంపెనీలు ధరను తగ్గించడం రైతులకే విస్మయం కలిగించేలా ఉంది. 2015లో సుబాబుల్ ధర టన్ను రూ.5,300 ఉండగా పదేళ్ల తర్వాత రూ.7,500 పలుకుతుంది. ఇప్పుడు 2024 డిసెంబర్‌కు ముందు రూ.8,100 ఉన్న టన్ను జామాయిల్ పలు దఫాలుగా ధర తగ్గించి రూ.6,800లకు కొనుగోలు చేస్తున్నారు. భద్రాచలం సమీపంలోని బిపిఎల్‌కు పొట్టు తీసిన సుబాబుల్‌ను మాత్రమే సరఫరా చేయాల్సి ఉంటుంది. పొట్టు తీసిన సుబాబుల్ డిసెంబర్ మాసం మొదటి వారంలో రూ. 10,500 ఉండగా వివిధ దశల్లో రూ.500, రూ.200, రూ. 300 ఇప్పుడు మరో రూ. 500 ధర తగ్గించారు. పదేళ్ల కాలంలో పెట్టుబడులు రెట్టింపైనప్పటికీ ధర మాత్రం అందుకు అనుగుణంగా పెరగ లేదు. ఇదే కంపెనీలు ఇతర ప్రాంతాల నుంచి కర్రను దిగుమతి చేసుకునేటప్పుడు మాత్రం టన్నుకు రూ. 18వేల చొప్పున చెల్లిస్తున్నారు. వియత్నం, థాయిలాండ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఇవే కంపెనీలు ప్రభుత్వం అటవీ భూముల్లో సాగు చేసిన జామాయిల్ కర్రను గతేడాది రూ. 11,150 చొప్పున కొనుగోలు చేశారు. రైతుల వద్దకు వచ్చేసరికి ధర తగ్గించేస్తున్నారు. రైతులకు ఒక ధర, దిగుమతికి మరో ధర, అటవీ భూముల్లో సాగు చేసిన జామాయిల్ కొనుగోలు చేసేటప్పుడు మరో విధంగా కంపెనీలు ఎందుకు వ్యవహరిస్తున్నారన్న ప్రశ్నకు సమాధానం లేదు. సాగు చేసిన రైతు అమ్ముకోక ఏమి చేస్తాడన్న ధోరణిలోనే వ్యవహరిస్తున్నారు తప్ప రైతు పక్షాన ఆలోచన చేయడం లేదన్న విమర్శలు వినవస్తున్నాయి. ఇదే సందర్భంలో రైతులు నేరుగా పేపర్ మిల్లులకు సరఫరా చేసే పరిస్థితి లేదు. చిన్నచిన్న వ్యాపారులు రైతుల వద్ద నుంచి సుబాబుల్ కొనుగోలు చేసి కంపెనీలకు విక్రయిస్తారు. రెండు నెలల్లోనే రూ. 1,300 టన్నుకు తగ్గించేసరికి రైతుల వద్ద నుంచి చిన్న చిన్న వ్యాపారులు సుబాబుల్, జామాయిల్ కర్రను కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వేలాది ఎకరాల్లో వంటలను సాగు చేశారు. ధర తగ్గడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కంపెనీలు, రైతులతో మాట్లాడి రైతుల మధ్య సమన్వయం చేసి సుబాబుల్, జామాయిల్ ధరలను పెంచేవిధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరో పక్క 40 రోజుల్లో రూ.1300 టన్నుకు ధర తగ్గిన నేపథ్యంలో మధిర మండలం దెందుకూరుకు చెందిన చిరు వ్యాపారి సోమవారం గుండెపోటుకు గురై ముప్వా వీరయ్య అనే వ్యక్తి మరణించాడు. ఈ ఏడాది వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. గతేడాది రూ. 20వేలు పైబడి పలికిన మిర్చి ధర రూ. 13వేల లోపు పలుకుతుండగా గతేడాది ఏడు వేలు పైబడి పలికిన పత్తి ధర ఈ ఏడాది నాలుగువేలకు మించి పలకలేదు. సుబాబుల్ పరిస్థితి కూడా అదే రీతిలో సాగి రైతులు ఆందోళన బాట పట్టక ముందే సమస్యకు తగు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# సొమ్ము ఆంధ్రాకు.. కాలుష్యం తెలంగాణకు...

(మొదటిపేజీ తరువాయి)

వెలువడుతున్న కాలుష్యం నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం గ్రామ రైతాంగాన్ని అనారోగ్యాల పాలు చేస్తుంది. పశువులు తాగే నీరు కలుషితం ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న పొగకు పంటలు మసిబారి దిగుబడి రాక ధరను కోల్పోతున్నారు. ఇది చాలదన్నట్లు ఈ పొలాల్లో పనిచేసిన వారికి చర్మ సంబంధ వ్యాధులు రావడంతో పాటు శ్వాసకోశ వ్యాధులు కూడా వస్తున్నాయి. అప్పలనర్సింహాపురం గ్రామ సమీపంలో ఆంధ్రా సరిహద్దును భద్రాద్రి స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీతో పాటు మరో కెమికల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. కెమికల్ ఫ్యాక్టరీ నుంచి దుర్గంధం వెలువడుతుండగా స్పాంజ్ ఐరన్ నుంచి విపరీతమైన పొగ వస్తుంది. ఈ గ్రామంలో ఈ ఫ్యాక్టరీల నుంచి వచ్చే పొగ కారణంగా నీరు కలుషితమవుతుంది. ఈ నీటిని తాగిన పశువులు, జీవాలు వ్యాధుల బారినపడుతున్నాయి. వీటన్నింటిపై గ్రామ రైతులు ఎంఆర్‌వో మొదలు హైదరాబాద్‌లోని పొల్యూషన్ బోర్డు దాకా అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. తమ స్థాయిలో నిరసనను తెలియజేశారు. అయిన అధికారులు స్పందించడం లేదు. కొత్తగూడెంలోని కాలుష్య నివారణ శాఖాధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి కాలుష్యానికి సంబంధించి ఈ ఫ్యాక్టరీలను మూసివేయాలని ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చినా ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా అధికారులు రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రాద్రి స్పాంజ్ ఐరన్, కెమికల్ ఫ్యాక్టరీలపై తగు చర్యలు తీసుకుని కాలుష్యాన్ని నివారించాలని కోరుతున్నారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పేవిధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయనున్న భవనాన్ని అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి పరిశీలించారు. భవనంలో చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండేవిధంగా ఏర్పాట్లు చేయాలని స్లైడింగ్ గేట్లు ఏర్పాటు చేయాలని, ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటి సారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరికొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలచే తయారు చేసిన పదార్థాలు, వస్తువులు మహిళా మార్ట్‌లో విక్రయించడం జరుగుతుందని ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, విక్రయించే మహిళా స్టోరీని డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలన్నారు. ఖమ్మంజిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేటు షాపింగ్ మాల్స్‌లో అనుసరిస్తున్న మోడల్‌లను పరిశీలించి మహిళా మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యేవిధంగా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్‌కు అవసరమైన నిధులు డిఆర్‌డిఓ ద్వారా రెండు రోజుల్లో అందించడం జరుగుతుందని పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్, బ్రిక్ వర్క్, వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసేవిధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, పిఆర్‌ఈఈ వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలన స్వర్ణయుగం : రావులపల్లి

**ప్రజాపక్షం/భద్రాచలం :** కేసిఆర్ పాలన స్వర్ణయుగమని, ఆ పేదల్ల పాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయపార్కులో వృక్షార్చన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసిఆర్ పాలనకు రేవంత్ రెడ్డి పాలనకు ఎంతో వ్యత్యాసం ఉందని, బిఆర్ఎస్ పాలనతో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుపోయిందన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసిఆరే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని, ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకోజ్ సునీల్ కుమార్, పూర్ణచంద్రరావు, జయ




ప్రేమ్‌కుమార్, రామకృష్ణ, విశ్వనాథ్, రాజు, ఏడుకొండలు, సూరిబాబు, ప్రదీప్, శివతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మిర్చి మార్కెట్ ముట్టడిని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం :** మిర్చి ధర తగ్గించి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మిర్చి ధర తగ్గింపును నిరసిస్తూ మంగళవారం జరిగే మిర్చి మార్కెట్ ముట్టడి, ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం సోమవారం గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోవిందరావు మాట్లాడుతూ జెండాపాటలోనే కుదింపు జరుగుతుందని, ఆ తర్వాత మరో రెండు, మూడు వేల రూపాయలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. పెట్టుబడి ఆధారంగా వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను నిర్ణయించాలని సుదీర్ఘ కాలంగా జరుగుతున్న ఆందోళనను పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి క్వింటా రూ. 25వేలు తగ్గకుండా కొనుగోలు చేయాలని, మిర్చి కొనుగోలుకు నాఫెడ్‌ను రంగంలోకి దించాలని గోవిందరావు డిమాండ్ చేశారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. మిర్చి ధర తగ్గింపుపై మంగళవారం జరిగే ఆందోళన, ముట్టడి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని మిర్చి ధర పెంపు కోసం జరిగే పోరాటాలకు మద్దతునివ్వాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్నవెంకటరెడ్డి, రామ్మూర్తి, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## లింగమంతుని జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ఖమ్మం :** లింగమంతుల జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు కోరారు. 54వ డివిజన్‌కు చెందిన జ్వాలా నర్సింహారావు కుటుంబ సభ్యులు జాతరకు వెళ్తున్న సందర్భంగా నాగరాజు తదితరులు



హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలని 1,000 ఏళ్ల నుంచి ఈ జాతర జరుగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయన్నారు. 54వ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో లింగమంతుని జాతరకు తరలి వెళ్లారు.

## బిఎన్ఎస్ఎస్ 41 సిఆర్‌పిసి సవరణకు కృషి చేయండి

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** బాధితులకు అండగా ఉంటుందని 35 బిఎన్ఎస్ఎస్ (41ఎ సిఆర్‌పిసి) సెక్షన్‌కు గతంలో సవరణలు చేశారని ఈ సవరణలు గుడిబండగా మారాయని రాష్ట్ర ప్రభుత్వం ఆ సెక్షన్ సవరించాలని ప్రముఖ న్యాయవాది తాళ్లూరి




దిలీప్ కోరారు. 35 బిఎన్ఎస్ఎస్ దుర్వినియోగం అవుతున్న తీరును సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు వివరించారు. పూర్తి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సవరించాలని ఆయన కోరారు. ఈ నోటీసు ద్వారా కేసుల సంఖ్య పెరిగి నిందితులకు భయం లేకుండా పోతుందని దిలీప్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్షపడే నేరాల్లో తప్పనిసరి అరెస్టులు అవసరమని లేనిపక్షాన నేరాల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. సీనియర్ న్యాయవాదులతో నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

## ఓ బాటసారి.. ఇది పూల దారి...

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని కల్లూరు టు మధిర రహదారిలో చెన్నూరు, పోచవరం వద్ద గత పది సంవత్సరాల క్రితం వేసిన హరితహారం పూల మొక్కలు చెట్లుగా మారి రోడ్డు ఇరువైపులా బాటసారులకు ప్రయాణికులకు వాహనదారులకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని ఇస్తున్నాయి. పువ్వుల ప్రేమికులు ఈ



రహదారిలో ఫోటో లకు ఫోజులు ఇస్తున్నారు. మరికొందరు ప్రయాణికులు ఆగి ఫోటోలు దిగుతున్నారు. నిత్యం ఈ రహదారిలో ప్రయాణికులు బాటసారిలు ఉద్యోగులు, కూలీలు అందరూ ఆహ్లాదాన్ని ఆనందాన్ని సంతోషాన్ని పొందుతున్నారు. ఈ పువ్వులు చెన్నూరు వద్ద పోచవరం వద్ద సుమారు అరకిలో మీటర్ వరకు కనబడుతూ కనువిందు కలిగిస్తుంటాయి.

## విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయిని

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని కప్పలబంధం యుపిఎస్ లో సోమవారం 2008లో డీఎస్సీలో టిటిసి వాళ్ళకి 30 శాతం కోటా తో నష్టపోయిన బిఈడి వారికి ప్రభుత్వం ఆమెను విధుల్లోకి తీసుకుంది. ఆమెను విధుల్లోకి తీసుకోవడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు



ధన్యవాదములు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఆమెను సోమవారం ప్రధానోపాధ్యాయులు రామ కోటేశ్వరరావు విధుల్లోకి తీసుకున్నారు. పాఠశాలకు ఐదు గురు ఉపాధ్యాయులు అవసరం కాగా ప్రస్తుతం నూతన ఉపాధ్యాయులతో ముగ్గురు అయినట్లు వారి పేర్కొన్నారు. దీనివలన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయునికి స్వాగతం పలికారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, డిఆర్‌వో ఎ.పద్మశ్రీ, డిఆర్‌డివో సన్యాసయ్యలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. ఖమ్మంలోని గ్లోరి జీసెస్ సోషల్ సర్వీస్ సొసైటీ వర్క్ అసోసియేషన్ డైరెక్టర్ డి. గంగయ్య తన స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రభుత్వ ఆధీనంలో నిరూపయోగంగా, ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని దరఖాస్తు చేశారు. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన ఎం. సీత పేదరికంలో ఉన్న తనకు ఖమ్మం దగ్గరలో ఉన్న బిసి గురుకులంలో స్వీపర్ పోస్టు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన బి. విజయ్ రూ.7.5 లక్షలతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల మరమ్మతులు, కరెంటు, నీటి వసతి కోసం పనులు చేశామని తమకు అడ్వాన్స్ రూ. 25వేలు మినహా ఏ బిల్లులు చెల్లించలేదని త్వరగా బిల్లులు చెల్లించాలని దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సుబాబుల్ ధర తగ్గింపుపై చర్యలు తీసుకోండి

**-అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** సుబాబుల్, జామాయిల్ ధరను తగ్గించి రైతులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ధర తగ్గింపుపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల నేతలు కోరారు. సోమవారం ఈ మేరకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతి పత్రం సమర్పించారు. సుబాబుల్, జామాయిల్ కోనుగోలు చేస్తున్న మూడు కంపెనీలు సిండికేట్‌గా మారి ధర తగ్గిస్తున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇష్టానుసారంగా ధర నిర్ణయించడంతో ఒక్కో రీతిలో కొనుగోలు చేస్తున్నారని ఇటీవల మూడు నుంచి 11 వందల రూపాయల వరకు టన్నుకు ధర తగ్గించారని తెలిపారు. ఇవే కంపెనీలు అధిక మొత్తం చెల్లించి దిగుమతి చేసుకుంటున్నాయని, అటవీ శాఖ నుంచి సైతం అధిక ధరకు కొనుగోలు చేస్తూ కేవలం రైతులను మాత్రమే దెబ్బతీస్తున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తగు పరిశీలన చేస్తామని కంపెనీలతో మాట్లాడి తగు న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నేతలు కొండపర్తి గోవిందరావు, పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి రమేష్, అడపా రామకోటయ్య, వట్టికొండ శ్రీనివాస్, నల్లమోతు శ్రీనివాస్, వేములపల్లి సుధీర్, ఏలూరి నాగేశ్వరరావు, చుంచు విజయ్ పాల్గొన్నారు.

# కెసిఆర్ కారణజన్ముడు : సండ్ర

**- కస్నాతండలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు**




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌:** చావునోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ కారణజన్ముడని, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కొనియాడరు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజుగూడెంలోని కస్నాతండ గ్రామంలోని ఓ రైతు పొలంలో మాజీ సీఎం కేసిఆర్ పుట్టినరోజువేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అక్కడి మిర్చి కల్లంలో మిరపకాయలతో హ్యాపీ బర్త్‌డే కేసీఆర్ అని రాసి రైతులు తమ అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ... సాధించిన తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 10సంవత్సరాల పాటు ప్రజా సంక్షేమ పాలనతో పాటు అభివృద్ధి పథం లో నడిపించారన్నారు. అన్ని కులాలు, మతాలకు సముచితం స్థానం కల్పిస్తూ ప్రజలందరిని ఐక్యం చేశారన్నారు. ప్రతీ ఒక్కరు కేసీఆర్ పాలనే బాగుందని మళ్లీ సారే రావాలని ముక్త కంఠంతో నినదిస్తున్నారన్నారు. ప్రజలంతా ఆనందంగా గడిపిన ఆ నాటి మంచి రోజులు మరల తిరిగిరాబోతున్నాయన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, శ్రేణులతో కలిసి కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ జెడ్పిటీసి యండపల్లి వర ప్రసాద్, ఏదులాపురం సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, నాయకులు మట్టా వెంకటేశ్వరరావు, చుంచు జానకిరాములు, రవి, నారాయణ, సతీష్, వినయ్, రైతులు మాలోత్ శంకర్, బాణోత్ రమేష్, మాలోత్ భాస్కర్, సతీష్, నాగేశ్వరరావు, శంకర్, రామా, క్రిష్ణయ్య, గురవయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు పిండిప్రోలు గ్రామంలో బిఆర్ఎస్ యువజన నాయకులు చామకూరి శరత్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ అనంతరం చామకూరి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలంతా సుఖ శాంతులతో జీవించారని, బీడు భూములకు సాగునీరు అందించి రైతులను ఆదుకున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చారని ఆయన అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయకుండా రైతులను అప్పులు పాలు చేశారని అన్నారు. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు ఆధ్వర్యంలో పిండిప్రోలు గ్రామపంచాయతీ సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ స్థానాన్ని అందరి సమిష్టి కృషితో గెలవబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు చామకూరి రాజు, గ్రామ శాఖ కార్యదర్శి పరికపల్లి చంద్రశేఖర్, పసలాది సత్యనారాయణ, చామకూరి నాగేందర్, పులుగుజ్జు మహేష్, చామకూరి వెంకట్, మేకల చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, ఉడుగుల బిక్షం, శ్రీను, ఐతనబోయిన సుధాకర్, పదముత్తు ప్రసాద్, ఐయిల పొంగు వెంకన్న,చామకూరి నరేందర్, చిట్టి, కిరణ్ , పప్పుల రాంబాబు, మడికండి కృష్ణ, గోకినపల్లి సహదేవ, పసలాది రమేష్,గోకనపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని పెద్దగోపతి హైస్కూల్ పదోతరగతి విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. వార్షిక పరీక్షల నిమిత్తం ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్, పెన్సిల్స్ అందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోపెల మార్క్ మాట్లాడుతు చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగల్ల రవికుమార్ ను విద్యార్థులకు పరీక్షసామాగ్రిని అందించడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాదిస్తే ఆపై చదువులకు మంచి కళాశాలలో సీటుదొరికేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు కేవలం చదువుపై మాత్రమే దృష్టిసారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, షేక్ రంజాన్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయా ఆరోగ్యానికి అండగా నిలిచిన విద్యార్థులు



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల కేంద్రం కొణిజర్లలో సమత సూపర్‌జెమ్స్ పాఠశాలలో ఆయాగా పనిచేసిన రమణ అనారోగ్యానికి గురికావడంతో స్పందించిన సూపర్ జెమ్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లితండ్రులనుంచి సేకరించిన విరాళం రూ 10 వేలు 25 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు రమణ కుటుంబ సభ్యులకు పాఠశాల ప్రిన్సిపాల్ కొణతం ఉమాశంకర్, గ్రామ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు చేతుల మీదుగా వితరణగా అందించారు. రమణ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

# నేటి మిరప రైతుల ధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ తల్లాడ :** ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఖమ్మం గ్రైండ్ మార్కెట్ వద్ద జరిగే ధర్నాకు అధికసంఖ్యలో మిర్చి రైతులు, రైతు సంఘం నా యకులు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు పిలుపునిచ్చారు. తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో కల్లాల్లో ఉన్న మిర్చిని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి రైతులు మిర్చి పంట పండిస్తే ప్రకృతి వైపరీత్యాలు, చీడ పీడ పురుగులతో రైతులు పంటను నష్టపోతున్నారని, తీరా పండించి పంటను అమ్ముకుందామంటే సరైన గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టపోతున్నారన్నారు. దీంతో రైతులు మానసిక ఒత్తిళ్లకు లోనై అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మార్క్‌ఫెడ్ నాఫెడ్ ద్వారా క్వింటా మిర్చి రూ.25వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. మిర్చి రైతుల న్యాయమైన డిమాండ్ల సాధనకై నిర్వహించనున్న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు పెరసాల వెంకటయ్య, దొడ్డి పిన్ని నాగేశ్వరరావు, కొమ్మూరి గోపాలరావు, పెరసాని సత్యనారాయణ, చెరుకుమళ్ళ వెంకటయ్య, అమరనేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఈనాడు తెలంగాణ ఇంత స్వేచ్ఛ వాతావరణంలో ఉందంటే కేవలం కేసిఆర్ అఖంటిత సంకల్పం మాత్రమేనని, ఈ సందర్భంగా కేసిఆర్ సేవలను కొనియాడారు. ప్రజా సంక్షేమం కోసం వినూత్నమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్‌లాల్, నాయకులు బద్దం కోటిరెడ్డి, జివిఆర్, కేతినేని చలపతిరావు, వజ్రాల రామిరెడ్డి, కోడూరు వీరకృష్ణ, కటిక నర్సింహారావు, కాంపాటి జమలయ్య, నర్సింహారావు, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, రేగళ్ళ సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్కన తన చేను చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని పాపటపల్లి గ్రామానికి కోదుమూరు శ్రీనివాసరావు కోరారు. సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ తన సొంత గ్రామం పాపటపల్లి అని హైదరాబాద్‌లో జీవిస్తున్నానని తెలిపారు. తనకు పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్కన భూమి ఉందని ఆ భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేశామని కొంత మంది ఆ ఫెన్సింగ్‌ను ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్‌లో 60 ఏళ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికారని అట్టి వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేసి తనకు న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎంఎల్‌సి, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్‌ఏలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకుల ఖమర్, బెల్లం వేణు, తాళ్లూరి జీవన్‌కుమార్, ఉప్పల వెంకట రమణ, తాజుద్దీన్, శీలంశెట్టి వీరభద్రం, సామినేని హరిప్రసాద్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాత, తెలంగాణ అభివృద్ధి ప్రధాత, తెలంగాణ జాతి పిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేసి కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. హాస్పటల్ ఆవరణలో పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు శనగపాటి సీతారాములు, డాక్టర్ బండి కొమరయ్య, సున్నం సత్యనారాయణ, సున్నం రాంబాబు, పుష్పాల సాయి, ఐతంరాజు నాగేశ్వరరావు, గోలి సందీప్, తానం కృష్ణ, ఊరపెద్ది వెంకన్న, తమ్మిశెట్టి శ్రీను, వాడే రాములు, పలగాని చెన్నకేశవులు, కర్నాటి రమేష్, బాజీ బాబా, ఆదిమూలం యాదగిరి, కందుకూరి సత్యనారాయణ, బజ్జూరి కృష్ణ, పద్దం వెంకటేష్, భూక్య ధర్మ, నుణావత్ వీరన్న, తాటి రవి, ఊకె అశోక్, బొర్రా సుధాకర్, కోర్స దుర్గారావు, నునావత్ రమేష్, నల్లబెల్లి వెంకటేశ్వర్లు, తాళ్ల శ్రీను, మీడియ మహేష్, సున్నం రాజు, బొర్రా రవి, గూడపాటి సురేష్, వనమా ప్రకాష్, పొక్కిలి రాజా, గండూరి అనిల్‌కుమార్, ప్రమోద్‌కుమార్, బరపటి శ్రీరాములు, వీరమళ్ళ చందు, నున్న నవీన్, యేసుపాక వెంకటేశ్వర్లు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంగా కెసిఆర్‌ను కోరుకుంటున్నారు..



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సీఎంగా కేసీఆర్ ను ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, జడ్పీ మాజీ వెస్ చెర్సన్ మరికంటి ధనలక్ష్మి, పార్టీ నాయకులు కోటి శ్రీనివాస్ రావు, శీలం వేంకటలక్ష్మి, మాదాసు ఆదాం, గొలుసు రవి, యాతుకుల భాస్కర్, కొండా కనక ప్రసాద్, పార్వతీ, ప్రవీణ్, వడ్లమూడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేసిఆర్ జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. కేసిఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం మమత ఆసుపత్రి నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కేసిఆర్ 35 పార్టీలను ఏకం చేశారన్నారు. ఒక్కడిగా బయలుదేరి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. 2023 ఎన్నికల్లో ప్రజలు కొంచెం తికమకపడ్డారని ఇప్పుడు వారికి అర్థమైందన్నారు. గురుకులాల్లో కాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్బర పరిస్థితిలో ఉన్నాయన్నారు. కేసిఆర్‌కు పేరు రాకూడదని కేసిఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం వద్ద గేట్లు ఓపెన్ చేయడం లేదని, సెక్రటేరియట్‌లో రాత్రి పూట వర్క్ చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహా రూపాన్ని కూడా మార్చారని కాంగ్రెస్ పాలనలో పేర్లు మార్పు తప్పితే ప్రజల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. తెలంగాణ ప్రజలు కేసిఆర్ లాంటి పరిపాలన దక్షకున్ని కోరుకుంటున్నారని అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే బిఆర్ఎస్ పార్టీ అన్నారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి సరిగ్గా అమలు కావడం లేదన్నారు. కేసిఆర్ ఆయురారోగ్యాలతో నూరెళ్లు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, ఆర్‌జెసి కృష్ణ, బచ్చు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు వీరునాయక్, మైనార్టీ అధ్యక్షులు తాజుద్దీన్, కొల్లు పద్మ, షకీనా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షం





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో తీవ్ర కష్ట నష్టాలను ఎదుర్కొన్న తెలంగాణ ప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషాబోయిన వీరన్న అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఇప్పటికి ఇప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వస్తే 100 సీట్లు పైగా బీఆర్ఎస్ గెలుచుకుంటుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలని బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆలుష్యం నాగేశ్వరావు,ఆర్మీ రవి, తాతా రవీందర్, కొప్పుల శ్రీను, మంచా నాయక్, చామకూరి రాజు, బోడ బుజ్జి, గంట కృష్ణ, పోలే పొంగు వెంకటేశ్వర్లు, పరికపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని పెద్దగట్టు జాతరలో ప్రత్యేక పూజలు





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని పెద్దగట్టు జాతరలో మల్లన్న స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన హస్నాబాద్ బిఆర్ఎస్ యువకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు సందర్భంగా సూర్యపేట జిల్లా పెద్దగట్టు జాతరలో మల్లన్న స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించామని హస్నాబాద్ యువ నాయకులు నాగరాజు, వెంకటేష్, గోపి తెలిపారు.

## ఘనంగా మాజీ సిఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కూసుమంచి :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతి పిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కూసుమంచి లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కూసుమంచి లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కే సీఆర్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండలాధ్యక్షుడు వేముల వీరయ్య మాట్లాడుతూ, రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు. భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ షాపులపై బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్..!







- మటన్, ఫిష్‌కై ఆసక్తి చూపిన మాంసం ప్రియులు
- సందులో సడేమియాలా క్యాష్ చేసుకున్న వ్యాపారులు
- అధికారుల పట్టింపులేక ఇష్టారాజ్యంగా విక్రయాలు
- కస్టమర్లు రాక వేలవేల బోయిన చికెష్ షాపులు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని చికెన్‌షాపులు ఆదివారం వేలవేలబోయాయి. బర్డ్‌ఫ్లూ కలకలం నేపథ్యంలో మాంసం ప్రియులు, మటన్, ఫిష్ కొనుగోలు కోసం ఆసక్తి చూపించారు. దీంతో చికెన్‌షాపులు కస్టమర్ల రాక కోసం ఎదురుచూసిన పరిస్థితులు నెలకొన్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సందులో సడేమియాలా వ్యాపారులు క్యాష్ చేసుకున్నారు. ఆరోగ్యవంతమైన గొర్రెలు, మేకలు కాకుండా అనారోగ్యమైన వాటిని కోసి విక్రయించారు. అలాగే చేపల వ్యాపారులు సైతం లైవ్‌ఫిష్ పేరిట ఐస్ చేపలను అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. రోజుకు రెండు, మూడు మేకలు, 20,30కేజీల చేపలు అమ్మేందుకు సాయంత్రం వరకు ఎదురుచూసే వ్యాపారులకు బర్డ్‌ఫ్లూ పుణ్యమా అని, మద్యాహ్నం 11,12గంటలలోపు విక్రయించుకున్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు, నాణ్యతను తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించారు.

### క్యాష్ చేసుకున్న వ్యాపారులు...

సాధారణ రోజుల్లో కిలో మటన్ రూ.800లు, చేపలు 130 ఉండేవి. బర్డ్‌ఫ్లూ కారణంగా ప్రజలు మటన్,ఫిష్ వైపు మళ్లడంతో వ్యాపారులు ఒక్కసారిగా రేటు పెంచారు. మటన్‌కు 900వందలు, చేపలకు 250 చొప్పున మాంసం ప్రియుల నుంచి వసూళ్లు చేశారు. వరంగల్‌క్రాస్‌రోడ్డు, పెద్దతండా, నాయుడుపేటతో పాటు ఖమ్మంరూరల్ మండలంలో చికెన్ ధరలను అమాంతం తగ్గించినప్పటికీ కొనడానికి ఆసక్తి చూప లేదు. అయినప్పటికీ చికెన్ అమ్మకాలు తగ్గిపోవడంతో నిర్వాహకులు కలవరం చెందుతున్నారు. ఆదివారం వస్తే చిన్న షాపులు రెండు, మూడు, పెద్ద షాపులు 5నుంచి10 వరకు గొర్రెలు, మేకలను అమ్ముకునేందుకు సాయంత్రం వరకు పడిగాపులు కాసేవారు. కానీ బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో మధ్యాహ్నం 11,12గంట లోపు మాంసం అమ్మకాలు జరగడంతో మటన్ దొరకకా చాల మంది వెనుతిరిగివెళ్లిపోయారు. సాదరాణ సమయంలో రెండు,మూడు నిమిషాలలోనే మటన్, చేపలను శుభ్రం చేసి ఇచ్చేవారు. అలాంటిది ఈ సమయంలో ఇచ్చేందుకు 20నుంచి30 నిమిషాల వరకు సమయం తీసుకున్నారు. బర్డ్‌ఫ్లూతో జోరుగా సాగిన వ్యాపారంతో ఇంకా ఎక్కువ గొర్రెలు, మేకలు, చేపలను తెచ్చి విక్రయించుకుంటే బాగుడేందన్న అభిప్రాయాన్ని వ్యాపారులు వ్యక్తం చేశారు.

### పుట్టగొడుగుల్లా మటన్‌షాపులు..

చికెన్, మటన్, షాపులు ఏదులాపురం మున్సిపాలిటిపరిధిలోని వరంగల్‌క్రాస్ రోడ్డు నుంచి పెద్దతండ వరకు సుమారు 40 షాపుల వరకు ఉన్నాయి. ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలలో మా అంటే 1,రెండు చొప్పున ఉన్నాయి. ప్రధానంగా వ్యాపారం మున్సిపాలిటీపరిధిలోనే పెద్ద ఎత్తున జరుగుతుంటుంది. ఇక్కడికి ఖమ్మంనగరంతో పాటు నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల నుంచి వచ్చి మటన్ కొనుగోలు చేస్తారు.చిన్న షాపులు రోజుకు 40, 50వేల వ్యాపారం, పెద్ద షాపులు 1లక్ష పైనే వ్యాపారం చేస్తుంటాయి. ఇప్పుడు వీటి వ్యాపారం ఒక్కసారిగా డిమాండ్ పెరగటంతో వ్యాపారులు రేట్లను పెంచి సొమ్ము చేసుకున్నారు. ఏదులాపురం మున్సిపాలిటితో పాటు ఖమ్మంరూరల్ మండలంతో కలిపి సుమారు 70షాపుల వరకు ఉంటాయి. ఇందులో కూడా ఎక్కువగా వ్యాపారం ఏదులాపురం మున్సిపాలిటీలోనే జరుగుతుంది. ఇక్కడ ఆదివారం వచ్చిందంటే 100నుంచి120కోళ్లను కోస్తారు. అలాంటిది ఇప్పుడు రెండు, మూడు కోళ్లను కోసి అమ్మలేకపోయారు.

### పట్టించుకోని అధికారులు...

పశువైద్యశాఖ, ఫుడ్‌సెఫ్టీ అధికారుల పర్యవేక్షణ వీటిపై పూర్తి స్థాయిలో కొరవడింది. ఎలాగో అధికారులు పట్టించుకోవడం లేదని, వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గతంలో పశువైద్యశాఖ నుంచి డాక్టర్ పరిశీలన చేసి మంచిదే అని నిర్ధారణ చేసిన తర్వాత విక్రయించేవారు. కానీ ఇప్పుడు వారికి ఈ అవకాశం లేకపోవడంతో మంసం వ్యాపారం నాణ్యత లేకుండా ఇష్టారీతిన కొనసాగుతుంది. అనారోగ్యమైన, సూడి మేక, గొర్రెలను కోస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డబ్బులు దోచుకోవడమే పరమావధిగా అడ్డగోలు వ్యవహారాలను యథేచ్ఛగా కనబరుస్తున్నారు. పంచాయతీలపరిధిలో ఉన్నప్పుడు వారు పట్టించుకోక పోగా కనీసం పన్నును సైతం విదించక పెద్ద ఎత్తున్న పంచాయతీల ఆదాయాన్ని నష్టపోయాయి. ఇప్పటికైన మున్సిపాలిటీ అధికారులు ప్రజా ఆరోగ్యానికి జరుగుతున్న ముప్పుపై దృష్టి పెట్టి, అనుమతుల మేరకు షాపులు ఉండేలా చూడాల్సిన అవసరం ఉంది.

### మటన్ దొరకలేదు : సునీల్, మెడికల్‌రిప్రజెంట్(పెద్దతండా)



నేను మా ఇంట్లో పిల్లల కోసం ప్రతీ ఆదివారం మటన్ తీసుకుంటాను. ఆ సమయంలో మటన్‌షాపులో ఆర్డర్ చేయగానే మటన్ 2,3నిమిషాలలో అందించేవారు. అలాంటిది ఇప్పుడు మటన్ కోసం గంటల తరబడి నిలుచున్న మటన్ దొరకలేదు. నాతో పాటు చాలా మంది మటన్ దొరకక వెనుతిరిగి వెళ్లిపోయారు.

### పశు సంవర్థక శాలల్లోనే ఉంది : హరిష్, పశువైద్యాధికారి



ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేసిన పశుసంవర్థకశాలల్లోనే ఎంటిమెటర్ఇన్స్‌పెక్షన్ ఉండేది. పశువైద్యుల పర్యవేక్షనలో జంతువులను కోసి ఆరోగ్యమైనవా?అనారోగ్యమైనవా లేక ఇతర సమస్యలు ఉన్నాయా?అనిగుర్తించి, నిర్ధారణ చేసుకునేవారు. ఇప్పుడు విచ్చలవిడిగా షాపులను ఏర్పాటు చేసుకొని గొర్రెలు, మేకలను కోసి అమ్ముకుంటున్నారు.

## ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను రేగా యూత్ బానోత్ శ్రీను ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్ కాలనీ సత్యసాయి స్కూల్ వద్ద రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రేగా కాంతారావు హాజరయ్యారు. ముందుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఆయన కూడా రక్తదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించడంలో కేసీఆర్ అహర్నిశలు ముందుండి నడిపించి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందిందని దానిలో ఎటువంటి సందేహం లేదన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులు కేసీఆర్‌కి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. అనంతరం రేగా యూత్ ఆధ్వర్యంలో రేగా కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ పోడియం ముత్యాలమ్మ, ఉద్యమకారులు పోడియం నరేందర్, సారపాక టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, నాయకులు బొల్లు సాంబశివరావు, బిత్రా సాయిబాబా, వలదాసు సాలయ్య, కుర్సం వెంకన్న, చల్లకోటి పూర్ణచంద్రరావు, లక్ష్మి చైతన్యరెడ్డి, బొబ్బిలి, బెజ్జంకి కనకాచారి, గుగులోత్ అశోక్, కృష్ణ, చెరికాని శివ, మాజీ ఎంపిటిసి వెంకటరమణ, పంగి సురేష్, చరణ్, సురేందర్‌రెడ్డి, అలీమ్ పాషా, సూదిపాక ఈశ్వర్, సాయి, వంశీ, సాయి, శ్రీను, నాని, తుంగ నాగయ్య, సురేష్, కోట జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమితి సింగారంలో విహెచ్‌ఎస్‌ఎన్‌సి మీటింగ్



**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు పరిధిలో గల సమితి సింగారం సబ్ సెంటర్ నందు సోమవారం విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రీషన్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గర్భిణీ స్త్రీలు, కిషోర బాలికలు, షుగర్, బీపీ పేషెంట్స్ పాల్గొన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికహారం తీసుకొని షుగర్, బీపీ పరీక్షలు చేయించుకొని, తగిన వ్యాయామం చేయాలని, అదే విధంగా అసంక్రమికత వ్యాధులైన షుగర్, బీపీ, రోగులు నెల నెలా పరీక్షలు చేయించుకుంటూ మందులు తీసుకోవాలని, రోజు ధ్యానం, యోగ, నడక వంటి వ్యాయమాలు చేయాలనీ సూపర్ వైజర్లు పరంగిని, జానకి సూచించారు. కార్యక్రమంలో రాంప్రసాద్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ బర్త్‌డే వేడుకలు



**ప్రజాపక్షం/కామేపల్లి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలను కామేపల్లి మండ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రహదారికి ఇరువైపులా మొక్కలు కూడా నాటారు. కేసీఆర్ అపర భగీరథుడని అన్నారు. కేసీఆర్ పదేళ్లపాలనలో చారిత్రాత్మక అభివృద్ధి జరిగిందని స్పష్టంచేశారు. అభివృద్ధి సంక్షేమ రంగంలో యావత్ దేశానికే నాటి తెలంగాణ ప్రభుత్వ పాలన మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు. పండుగ వాతావరణంలో కోలాహలంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల నాయకులు చిప్పలపల్లి శ్రీనివాసరావు, ముత్యం రామకృష్ణ, ఆదూరి ప్రసాద్, బత్తుల వెంకటస్వామి, రాయల చిన్న వెంకటేశ్వర్లు, ధారావత్ రాందాస్ నాయక్, సురేష్, వెంకటేశ్వర్లు, అజ్మీర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలు ఇచ్చిన ఆరు గ్యారంటీలను 420 వాగ్దానాలను అమలు చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. సోమవారం కారేపల్లి మండలం పేరుపల్లి ప్రాంతంలో మిర్చి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఈనెల 20వ తేదీన హైదరాబాద్‌లో జరుగు ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి

**-బ్యాంకింగ్ లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి**
**-యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించిన కలెక్టర్**






**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం ముస్తఫానగర్‌లో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంక్ నూతన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకర అంశమన్నారు. సమాజంలో ధరలు పెరుగుతున్నాయని పెరుగుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో నగదు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడం, పై చదువులు చదవడం, ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయన్నారు. వీధి వ్యాపారులు, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, చిన్న, సన్నకారు రైతులకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పులు తీసుకొస్తాయన్నారు. మహిళలు సొంత బ్యాంకింగ్ ఖాతాలు ప్రారంభించి మనం చేసే వ్యాపారాలకు సంబంధించిన లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్వహించాలని వడ్డీ రేటు, ఈఎంఐలు, బ్యాంకింగ్ లావాదేవీలపై మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు. నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ 25 మంది లబ్దిదారులకు పిఎం విశ్వకర్మ క్రింద రూ. 22.50 లక్షలు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్దిదారులకు రూ.1.75 కోట్లు, 124 స్వశక్తి సంఘాల మహిళలకు రూ. 21.56 కోట్ల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిజిఎం ఎ. హన్మంతరెడ్డి, ఏజిఎంలు టి. సర్వేష్, ఎన్. సుధాకర్‌రావు, చీఫ్ మేనేజర్ ఆర్. రాజాప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా ఫర్వీన్, కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీల వల్ల వ్యవసాయం చేయలేకపోతున్నాం..

**-మంత్రి పొంగులేటిని కలిసిన అప్పల నరసింహంపురం రైతులు**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని అప్పలనరసింహాపురంలోని ఐరన్, కెమికల్ ఫ్యాక్టరీల వల్ల వ్యవసాయం చేయలేకపోతున్నామని గ్రామానికి చెందిన బాధిత రైతులు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం ఖమ్మం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ఫ్యాక్టరీ పై ఫిర్యాదు చేశారు. ఫ్యాక్టరీ వలన రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. పంటలకు దుమ్ము తో పాటు పొగ వలన పంట మసిబారి కాత పూత ఉండటం లేదు. కాస్తో కూస్తో వచ్చిన పంట వలన మూసి బారింది అన్ని దళారులు అందినా కాడికి దోచుకుంటున్నారు అని వాపోయారు. మూగజీవాలు, రైతులు అనారోగ్యం పాలవుతున్నామని తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బాధిత రైతులు తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కోర్లకుంట్ల నాగేశ్వరరావు, బాధిత రైతులు లక్కినారాయణ, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ముదిగొండ :** బిఆర్‌ఎస్ అదినేత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71 జన్మదిన వేడుకలను సోమవారం ముదిగొండ ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్, మాజీ రైతు బంధు కన్వీనర్ పోట్ల వెంకట ప్రసాద్, బీఆర్‌ఎస్ మండల నాయకులు మందరపు ఎర్ర వెంకన్న, బంకా మల్లయ్య, పాము శిల్వరాజు, పచ్చా సీతారామయ్య కోటి అనంతరాములు, తాటికొండ రమేష్, కోడె బాబు, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యసేవలపై తనిఖీ



**ప్రజాపక్షం/చింతకాని :** నేరడ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో అందుతున్న వైద్యసేవలపై జాతీయ ఆరోగ్యమిషన్ వారు సోమవారం నేషనల్ క్వాలిటీ కంట్రోల్ ఎస్‌స్మెంట్ కార్యక్రమం వర్చువల్ పద్ధతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ భార్గవ్ , పుష్పలత 7 విభాగాలలో తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు దుర్గా , బిందు, డాక్టర్ ఆల్తాఫ్, సాయికుమార్, చింతకాని వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చింతకాని :** మాజీ ముఖ్యమంత్రి బారాస వ్యవస్థాపకులు కేసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం చింతకాని మండలం లచ్చగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బారాస మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, నాయకులు మంకెన రమేష్, వంకాయలపాటి లచ్చయ్య,సహకార సంఘం డైరక్టర్ నన్నక కోటయ్య, బండి రామారావు, గడ్డం శ్రీను, రత్నాకర్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- సిపిఐ రాష్ట్రం కంట్రోల్‌కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా**
**- నేడు ఖమ్మం నగరంలోని మిర్చిమార్కెట్ ఎదుట ధర్నా**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** మిర్చి పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడంతో పాటు బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంరూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ముత్తగూడెంలో రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ..వడ్డీలు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆ రైతు కష్టాన్ని వ్యాపారులు, అధికారులు సొమ్ము చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. తక్షణమే ప్రభుత్వాలు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..గత సంవత్సరంలో క్వింటా ధర రూ.25వేలు పలికినప్పుడు నేడు 9,10,11వేలకు పడిపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది అధికారులు, దళారులు కలిసి చేస్తున్న కుట్రగా కనిపిస్తుందన్నారు. ఈ వ్యవహారాలను నిరసిస్తూ మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని నేటి ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని మిర్చి మార్కెట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బానోత్ రాంకోటి, ఎడ్లపల్లి శంకరయ్య, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం ఖమ్మంరూరల్ మండల అధ్యక్షులు మామిడి శంకర్‌రెడ్డి, వెన్నం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, జాతి పిత, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అపర భగీరధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం జూలూరుపాడు మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూలూరుపాడు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, నాయకులకు కేక్ తినిపించారు. అలాగే బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో జూలూరుపాడు మండల కేంద్రంలో సాయిబాబా గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలుదాస్ కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, భూక్యా సేవా, సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లు, రెడ్డిబోయిన రాము, భూక్యా జోహార్ లాల్, మాజీ వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, మాజీ ఎంపీటీసీ లు వాడ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఈసాల వేంకటేశ్వర్లు, భూక్యా రాములు, బాణోత్ హరిలాల్, వాంకుడోత్ వెంకన్న, మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సిద్ధిబోయిన పుల్లారావు, బాణోత్ శంకర్, బాణోత్ చందర్, బానోత్ బిక్కు, తాళ్లూరి రామారావు, పుల్లయ్య, హనుమంతు, శేషగిరి తదితర పార్టీ ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని ప్రభుత్వ ఉన్నత జిల్లా పరిషత్ మరియు రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ఆదేశాల మేరకు సి.వి.రామన్ కాలేజ్ వారి సౌజన్యంతో సోమవారం నివేదిత ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పరీక్షలు రాసే విధానంపై అవగాహన, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించేందుకు, విద్యార్థులను ఉత్తేజపరిచి దిశా నిర్దేశం కార్యక్రమాలపై సురేందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలను టిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని బిఆర్‌ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామంతో తెలంగాణ తల్లి విగ్రహానికి మండల టిఆర్‌ఎస్ కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శీలం కవిత, నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, షేక్.మస్తాన్‌వలీ, సంక్రాంతి కృష్ణారావు, శ్రీపాల శెట్టి తిరుపతిరావు, బొర్రా నర్సింహారావు, జనార్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** యువత స్వశక్తితో ఎదగాలి అని సీపీఐ నేలకొండపల్లి మండలం కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో పాన్ షాప్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు తో కలిసి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత ఉద్యోగుల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదిగి పది మంది ఆదర్శంగా నిలవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కుక్కల హనుమంత రావు, భూక్యా బాలాజీ, నరేష్, భూక్యా రవి, రంజిత్, కడియల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమిస్తేనే అత్యున్నత ఫలితాలు

**-పిఎస్ఆర్ ట్రస్టు సేవలు అభినందనీయం**
**-టిజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి**



**ప్రజాపక్షం/ఖమ్మం :** శ్రమిస్తేనే అత్యున్నత ఫలితాలు వస్తాయని అత్యున్నత ఫలితాతోనే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుతారని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించడం విద్యార్థుల్లో ఉన్న మేధా సంపత్తి, ప్రతిభను వెలికితీయడమేనని ఆయన తెలిపారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్టు అధ్యక్షులు పుల్లయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ముందు వరుసలో నిలవాలంటే ఇటువంటి పరీక్షలకు తప్పక హాజరు కావాలని ఏలూరి సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరేందుకు మరింతగా శ్రమించాలని ఇప్పుడు శ్రమిస్తేనే భవిష్యత్తు ఆనందమయం అవుతుందని విద్యార్థులకు సూచించారు. ప్రతిభా పాటవ పరీక్షల్లో విజేతలైన వారికి నగదు బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మ, జగదీశ్వర్, శాంసన్, రాయల రవికుమార్, టిజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ప్రభుత్వ పరీక్ష అసిస్టెంట్ కమిషనర్ జి. రమేష్, డిసిఈజి కార్యదర్శి నారాయణ, మండల విద్యాశాఖాధికారి శైలజలక్ష్మి, ఎన్‌జీవో జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సుబ్బారావు, పరిశ రాంమోహన్‌రావు, వీరభద్రరావు, భాస్కరాచారి, వెంకట్రామిరెడ్డి, సైకాలజిస్టు తాళ్లూరి లక్ష్మి, ట్రస్టు సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మి రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పాటవ పరీక్ష విజేత వెన్నెల

**-ద్వితీయ స్థానంలో నిలిచిన సాయి గౌతమ్**



**ప్రజాపక్షం/ఖమ్మం :** పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పదవ తరగతి టాలెంట్ టెస్టులో జలగం నగర్ ఉన్నత పాఠశాలకు చెందిన వెన్నెల విజేతగా నిలిచారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు తొలుత మండల స్థాయిలో ఈనెల 12న పరీక్షలు నిర్వహించారు. ప్రతి మండలం నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించారు. ప్రథమ స్థానంలో వెన్నెల నిలవగా ద్వితీయ స్థానంలో మధిర టివిఎం జిహెచ్ఎస్‌కు చెందిన సిహెచ్ సాయి గౌతమ్, తృతీయ స్థానం జెడ్పిహెచ్ఎస్ బల్లేపల్లికి చెందిన చందా భావన దక్కించుకున్నారు. కెజిబివి కేటగిరిలో ప్రథమ స్థానాన్ని ఖమ్మం రూరల్ కొత్తూరుకు చెందిన కార్తీక రేణు, ద్వితీయ స్థానాన్ని అదే పాఠశాలకు చెందిన సిహెచ్ కీర్తి, తృతీయ స్థానాన్ని కెజిబివి రఘునాథపాలెంకు చెందిన తేజశ్రీ దక్కించుకున్నారు. తరగతుల వారీగా తెలుగులో జి. నవ్య, హిందీలో వి. తేజశ్రీ, ఇంగ్లీష్‌లో భవిష్య, గణితంలో కె. లహరి, సైన్స్‌లో వి. తేజశ్రీ, సాంఘిక శాస్త్రంలో కార్తీక రేణు నిలిచారు. విజేతలకు పరిశ సీతారత్నం ట్రస్టు నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ. 10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన రూ. 6వేలు, తృతీయ స్థానంలో ఉన్న వారికి రూ.4వేలు అందజేశారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో టిజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి వేలాద్రి, డిఈవో సోమశేఖరశర్మ, ట్రస్టు అధ్యక్షులు పరిశ పుల్లయ్య, వివిధ రంగాలకు చెందిన పలువురు పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ దరఖాస్తు పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసిలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యయ ప్రయాసలకు ఓర్చి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని, వాటిని అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించిన నాడే వారికి పరిపాలనపై నమ్మకం కుదురుతుందన్నారు. పరిష్కారం జాప్యం తగదని, పరిష్కరించలేని వాటిపై తమకు నివేదించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో పాటు అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వల్లే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

**వైరాలో ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు**



**ప్రజాపక్షం/వైరా:** కెసిఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి అన్నారు. స్థానిక కాపా మురళీకృష్ణ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కెసిఆర్ జన్మదిన సందర్భంగా కేక్‌ను కట్ చేసి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈస ందర్భంగా మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కెసిఆర్ పదేళ్ల పాలన తెలంగాణ రాష్ట్రానికి ఎంతో ఆదర్శమని ప్రస్తుతం రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కాంగ్రేస్ పాలన రాక్షస పాలన తలపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, మాజీ మున్సిపాల్ కౌన్సిలర్ మాదినేని సునీత, బానోతు సక్కుబాయి, ఏదునూరి శ్రీను, మాదినేని దుర్గాప్రసాద్, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, లగడపాటి ప్రభాకర్, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఆదూరి ప్రేమ్, అప్పం సురేష్, గుజ్జర్లపూడి దేవరాజు, బట్టా భద్రయ్య, విలాసాగరం నరేష్, తోటకూర వీరబాబు, షేక్ సైదా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/పాల్వంచ :** వసతి గృహాలు, పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు, మరుగుదొడ్లు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం ఆయన పాల్వంచ ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పలు రకాల పనులను పరిశీలించారు. మరుగుదొడ్ల పనులు మంగళవారం నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు దస్తులు ఆరబెట్టుకునేందుకు ఏర్పాటు చేసిన ఫైన్ ఫిట్టింగ్ తాడు పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మగిత వసతి గృహాల్లో కూడా ఇదే రీతిలో ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన బెడ్లును పరిశీలించిన ఆయన విద్యార్థులందరికీ సరిపడా బెడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిడి మణెమ్మ, భద్రు తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టును సందర్శించిన ఏఎంసి చైర్మన్

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టును ఖమ్మం ఏఎంసి చైర్మన్ యరగర్ల హన్మంతరావు పరిశీలించారు. సోమవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద గల ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్టును చైర్మన్ యరగర్ల హన్మంతరావు పరిశీలించారు. అక్కడ రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాము, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైరా శాంతినగర్‌కు చెందిన కొమ్ము శ్రీనివాస్ ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. వారి కుటుంబసభ్యులకు లయన్ వుంద్రు శ్యామ్ బాబు సహకారంతో నిత్యవసర సవ్తువులు, ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజెఎస్ లయన్ లగడపాటి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో గ్రేట్ విజన్ క్లబ్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ శ్రీకాంత్, తోటకూర గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, కొమ్ము విజయ్ పాల్గొన్నారు.

## శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ ప్రారంభం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండల ప్రజలకు గ్యాస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లపల్లి మండల ప్రజలకు గతంలో గ్యాస్ సేవలు అందుబాటులో లేక సుదూర ప్రాంతమైన ఇల్లందు నుండి గ్యాస్ బండ్లు రావడంతో ప్రజలపై రవాణా ఖర్చు పడి గ్యాస్ ధర పెరగడంతో ఇబ్బంది పడేవారని అన్నారు. ఇక మండల కేంద్రంలో గ్యాస్ సేవలు అందుబాటులోకి రావడంతో కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ పూనెం నరసయ్య, ధనలక్ష్మి, భరత్, భార్గవ్, స్థానిక ఎస్ఐ రతీష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామనరసయ్య, వ్యాపారస్తులు బూరుగడ్డ రాములు, సంక ప్రభాకర్, నరెడ్ల వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారులంతా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బారుకు హాజరైన ఆయన వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన దరఖాస్తులు స్వీకరించి, పరిశీలించి సంబంధిత అధికారులకు బట్వాడా చేశారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో నివశించే గిరిజనులు అనేక సమస్యలతో సతమతం అవుతుంటారని, అధికారులపై నమ్మకంతో న్యాయం జరుగుతుందని ఇక్కడిదాకా వస్తుంటారని చెప్పారు. అలాంటి వారి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. పరిష్కారానికి నోచుకోని వాటిపై తగిన రీతిలో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ యూనిట్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జీనేక్స్ సీడ్స్ ఇండియా పంట అధిక దిగుబడిపై అవగాహన



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన గొగ్గెల సతీష్ అనే రైతు రాఘవాపురం గ్రామ చివరిలో వేసిన సింహా రకం(1134) మక్కల పంటను సోమవారం ఉదయం పరిశీలించారు. మొక్కజొన్న పంట వద్ద జీనెక్స్ సీడ్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారి పంట దిగుబడిపై 300 మంది రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు. జీనెక్స్ వారి నవతరం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల కంకి పొడవుగా బలమైన గింజలతో ఉన్నాయని, దీని వల్ల అధిక దిగుబడి వచ్చిందని ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. కష్టపడి సాగు చేసిన మొక్కజొన్నల పంటకు అధిక దిగుబడి రాబడి వచ్చినప్పుడే రైతులకు అసలైన ఆనందం లభిస్తుందని అన్నారు. ఈసందర్భంగా కంపెనీ యాజమాన్యం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విత్తనంలో పంట పండించిన రైతుకు అధిక దిగుబడి రావడం ఏజెన్సీ గ్రామీణ రైతులతో పాటుగా డీలర్లకు కంపెనీకి గొప్ప పేరు ప్రఖ్యాతలు లభించిందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తదనంతరం సింహరకం పంట అధిక దిగుబడి రావడంతో రైతును ప్రముఖ వ్యాపారస్తుడు బూర్ల రాంబాబు శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జగన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు దరఖాస్తు చేసుకోండి

**ప్రజాపక్షం/భద్రాచలం :** అర్హులైన ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి ప ఆటిల్ తెలిపారు. ఈ పథకానికి ఎంపికైతే నెలవారీ భత్యం రూ.5వేలు, ఒకసారి రూ.6వేలు మంజూరు అవుతాయని చెప్పారు. 12 నెలల ఇంటర్న్‌షిప్ కాలవ్యవధిలో కనీసం ఆరు మాసాల ఉద్యోగ శిక్షణ, వాస్తవ ప్రపంచ అనుభవాన్ని, తి పరమైన వాణిజ్య నెట్‌వర్కింగ్ రూపొందించి ఉపాధి అవకాశాలు అకాశాలు మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 24 సం. మధ్య వయస్సు ఉండాలని, కుటుంబలో ఎవ్వరూ ప్రభుత్వ ఉద్యోగం చేసి ఉండరాదని చెప్పారు. పది, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా, డిగ్రీ అర్హత ఉండాలని సూచించారు.